జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 13 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6

### మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం
## అందరూ భాగస్వాములు కావాలి.

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.
- గంజాయి, డ్రగ్స్ వాడకం శారీరక – మానసిక ఆరోగ్యానికి హానికరం.
- గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా కొత్తగూడెం పోలీసుల కృషి.
- విద్యార్థుల దృష్టి,భవిష్యత్తు, జీవిత లక్ష్యాలపై ఉండాలి.



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి:**పాల్వంచ నవభారత్ కేఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా

మిగతా 2 లో...




### సింగరేణి మనుగడ కోసం
# కీలక నిర్ణయం

**ఇకపై బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొన నున్న సింగరేణి**

**వేలంపాటల్లో బ్లాకులు దక్కితే ఉద్యోగ భద్రత – రాష్ట్రానికి లాభం**

**60 వేల కోట్ల రెవెన్యూ నష్టం తర్వాత వ్యూహాత్మక మలుపు**

**40 వేల రెగ్యులర్, 30 వేల కాంట్రాక్టు కార్మి కుల భవిష్యత్తు కొత్త బ్లాకులపై ఆధారపడి ఉంది**

**గ్రీన్ ఎనర్జీ, బంగారం–రాగి అన్వేషణతో విస్తరిస్తున్న సింగరేణి**

**విలేకరుల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ మనుగడ, వేలాది మంది కార్మికుల భవిష్యత్తు, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై దేశంలో జరిగే బొగ్గు గనుల వేలంపాటల్లో సింగరేణి సంస్థ కూడా పాల్గొననున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం ప్రకటించారు. హైదరాబాద్ లోని డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. "గతంలో వేలంపాటల్లో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి రెండు ప్రధాన బొగ్గు బ్లాకులను కోల్పోయింది. దీంతో సంస్థకు రూ.60 వేల కోట్ల రెవెన్యూ, రూ.15 వేల కోట్ల లాభాలు దూరమయ్యాయి. ఇది ఘోర తప్పిదం" అని స్పష్టం చేశారు. కొత్తగూడెం, సత్తుపల్లి, కోయగూడెం ప్రాంతాల్లో ఉన్న బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థలకు దక్కడం వల్ల సింగరేణి వెనకబడి పోయిందని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోతుండటంతో మరో ఐదేళ్లలో పది గనులు మూతపడే ప్రమాదం ఉందని, దీంతో వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితంగా

మిగతా 2 లో...



### బీజాపూర్ లో
# ఎన్ కౌంటర్

- ఇద్దరు మావోయి స్టులు మృతి
- ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

**చర్ల, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లోని నక్సల్ ప్రభావిత బీజాపూర్ జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో భద్రతా దళాలు ఇద్దరు నక్సలైట్లను హతమార్చాయి. పోలీసు అధికారులు సమాచారం ప్రకారం బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికిపై సమాచారం ఆధారంగా భద్రతా దళాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ ఆపరేషన్ సమయంలో శుక్రవారం ఉదయం నుండి భద్రతా దళాలు మావోయిస్టుల మధ్య అడ పాదడపా ఎదురుకాల్పులు కొనసాగాయి . ఇప్పటివరకు ఎన్ కౌంటర్ స్థలం నుండి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. దీనితో పాటు, .303 రైఫిల్, పేలుడు పదార్థాలు

మిగతా 2 లో...

# అక్రమ ఇసుక "దందా "

- పట్టించుకుని అధికారులు
- రెచ్చిపోతున్న ఇసుక సూరులు
- మామూళ్ల మత్తులో అధికారులు ..?



**కొత్తగూడెం సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** మా మామూళ్ల మాకు వస్తే చాలు అనుకుంటున్నారేమో అధికారులు,అందుకే మండలంలో ఏం జరిగినా అధికారులు మాకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా ఆరోపణ వెలువెత్తుతున్నాయి. లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని హేమచంద్రాపురం, ఎదురుగడ్డ, సాటివారిగూడెం తదితర గ్రామ పంచాయతీల నుంచి నిత్యం అడ్డు అదుపు, లేకుండా ఇసుక, మట్టి తోలకాలు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలియవస్తుంది. ఎవరైనా సమాచారం

మిగతా 2 లో...

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

- 43 లక్షల విలువైన 86 కిలోల గంజాయి స్వాధీనం
- యన్.డి.ఆర్.యఫ్ కానిస్టేబుల్ తో సహా ఐదుగురు అరెస్ట్ ,ముగ్గురు పరారి



**దమ్మపేట, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పోలీసు స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున గంజాయి రవాణా ముఠా అదుపులోకి వచ్చింది. శుక్రవారం ఉదయం (12-09-2025) 8.30 గంటల సమయంలో పట్వారిగూడెం గ్రామ శివారులో అశ్వరావుపేట సీఐ పింగిలి నాగరాజు సూచనల మేరకు, దమ్మపేట ఎస్ఐ బి.సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా పారిపోతున్న ఇన్నోవా కారును వెంబడించి పట్టుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా నకిలీ నంబర్ప్లేట్ తో నడుపుతున్నట్లు గుర్తించారు. అసలు నంబరు PB10 DU 0831 కాగా, దానిపై TS 11 EA 1724 నంబర్ప్లేట్ను అమర్చినట్లు బయటపడింది. వాహనంలో నాలుగు బస్తాలలో 40 ప్యాకెట్లుగా

మిగతా 2 లో...

## మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ భాగస్వాములు కావాలి.



(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా,ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్య సాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు,జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని సూచించారు.గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు.

## బీజాపూర్ లో ఎన్కౌంటర్

(మొదటి పేజీ తరువాయి...)

రోజువారీ ఉపయోగించే వస్తువులు వంటి ఇతర ఆయుధాలను కూడా సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని, కాబట్టి ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశం, ఆపరేషన్ లో పాల్గొన్న భద్రతా దళాల సంఖ్య ఇతర సున్నితమైన సమాచారాన్ని ప్రస్తుతానికి పంచుకోలేమని అధికారులు తెలిపారు. ఆపరేషన్ పూర్తయిన తర్వాత వివరణాత్మక సమాచారాన్ని పంచుకుంటామని అధికారులు తెలిపారు.2025లో ఇప్పటివరకు ఛత్తీస్ గఢ్ లో జరిగిన వివిధ ఎన్ కౌంటర్ లలో మొత్తం 243 మంది నక్సలైట్లు మృతి చెందారు . వీరిలో ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్ లో 214మంది నక్సలైట్లు,రాయ్ పూర్ డివిజన్ లోని గరియాబంద్ జిల్లాలో 27 మంది , దుర్గ్ డివిజన్ లోని మోహ్లా-మన్ పూర్-అంబాగఢ్ చౌకీ జిల్లాలో ఇద్దరు మృతి చెందారు.

## అక్రమ ఇసుక "దందా "

(మొదటి పేజీ తరువాయి...)

ఇస్తే వారిపై ఇసుక సూరులు, బెదిరింపులు,దాడి చేసిన సంఘటన కూడా లేకపోలేదు. సమాచారం అందించిన వారిని గోప్యంగా ఉంచకుండా అధికారులే వారి గురించి చేరవేస్తున్నారని అనుమానాలకు తవిస్తున్నది, ప్రభుత్వ పథకం వారికి వరంగా మారింది. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, మట్టి వారికి నచ్చినట్లుగా అధిక ధరకు, అక్రమ రవాణా చేస్తు దోచుకుంటున్నారు. వాగులో నుంచి ఇసుకను ఎడ్లబండ్లతో నిర్మానుష్య ప్రదేశానికి తరలించి, అవకాశాన్ని బట్టి అధిక ధరకు నూతనంగా గృహాలు నిర్మిస్తున్న వారికి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటి, పర్యావరణ సమతుల్యం దెబ్బతినే అవకాశం ఎంతైనా ఉన్నది. ఇప్పటికైనా అధికారులు వసూళ్ల మత్తు వీడి అక్రమ ఇసుక, మట్టి దందాన్ని అడ్డుకట్ట వేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సింగరేణి మనుగడ కోసం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి...)

మారుతుందని వివరించారు. ప్రస్తుతం సింగరేణిలో 40 వేల రెగ్యులర్ ఉద్యోగులు, 30 వేల కాంట్రాక్టు సిబ్బంది పని చేస్తున్నారు. వీరి భవిష్యత్తు కొత్త బొగ్గు బ్లాకులపై ఆధారపడి ఉందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "వేలంపాటల్లో సింగరేణి బ్లాకులు దక్కించుకుంటేనే ఉద్యోగ భద్రత, సింగరేణి మనుగడ రెండు కూడా కాపాడబడతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**♦ కొత్త దిశలో అడుగులు..**

కేవలం బొగ్గు ఉత్పత్తి కాకుండా, సింగరేణి విస్తరణ దిశగా కూడా పలు



నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు. "సింగరేణి గ్లోబల్" పేరుతో అంతర్జాతీయ ఖనిజ రంగంలోకి ప్రవేశించి కీలక ఖనిజాల ఉత్పత్తికి సిద్ధమవుతోందన్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75శాతం రాయల్టీతో లైసెన్సు సాధించిందని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి ముందడుగు వేసిందని, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రత్యేకంగా "సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్" ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సంస్థ సిఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణికి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా, కొత్త బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల పరిమితంగా మిగిలిపోయాం. రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల సింగరేణి మరల ముందుకు సాగడానికి అవకాశం లభించింది" అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్సిసి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి

**● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి:** ఎన్ సి సి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మణుగూరు మిట్ట గూడెం లోని తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ సి సి క్యాంపు ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న ఎన్సిసి క్యాడెట్లతో మాట్లాడుతూ, దేశభక్తి, క్రమశిక్షణ, నిబద్ధత వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు, ఎన్సిసి శిక్షణ ద్వారా క్యాడెట్లు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదిగి, దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలన్నారు, ప్రస్తుత కాలంలో విద్యతో పాటు విమర్శనాత్మక ఆలోచన, సహకారం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థిలో పెంపొందితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడగలరని తెలిపారు. ఎన్సిసి ద్వారా లభించే అవకాశాలను ప్రతి క్యాడెట్ వినియోగించుకోవాలని , ఈ శిక్షణ ద్వారా సివిల్ సర్వీసులు, రక్షణ రంగం, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. భద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవి బండారుపల్లి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్



(మొదటి పేజీ తరువాయి...)

ప్యాక్ చేసిన గంజాయి మొత్తం 85.540 కిలోలు లభ్యమైంది. దీని విలువ సుమారు రూ.42,77,000గా అంచనా వేశారు. అదనంగా నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక ఐడీ కార్డు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారిలో ఒకరు NDRF కానిస్టేబుల్ కావడం గమనార్హం. అరెస్టు అయినవారు: 1. పనగుడు శివకృష్ణ (CISF కానిస్టేబుల్, NDRF డిప్యూటేషన్‌లో ఉన్నవాడు) – ట్రాన్స్‌పోర్టర్ 2. జయరామన్ మహేష్‌కుమార్ (థంజావూర్, తమిళనాడు) – రిసీవర్ 3. కృష్ణమూర్తి మారియప్పన్ (మదురై, తమిళనాడు) – రిసీవర్ 4. కందసామి రంజిత్ (తూతుకూడి, తమిళనాడు) – రిసీవర్ 5. రాము వసంత్ (మదురై, తమిళనాడు) – రిసీవర్ పరారీలో ఉన్నవారు: 1. సిబో (ఒడిశా, సప్లయర్) 2. స్వాతి @ దేవి (రాజమండ్రి, రిసీవర్) 3. శన్ముఖం (తిరువుర్, తమిళనాడు, రిసీవర్) ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుతో పాటు పోలీస్ సిబ్బంది వీర, లక్ష్మయ్య, రమేష్, రాజేష్ కీలక పాత్ర పోషించారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని చాకచక్యంగా నిందితులను పట్టుకున్న దమ్మపేట పోలీసులను జిల్లా ఎస్పీ, పాల్వంచ డీఎస్పీ అభినందించారు.

## సిపిఎం పార్టీ ఆద్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



**దమ్మపేట, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండల సిపిఎం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన సిపిఎం పార్టీ అగ్ర నాయకులు, పూర్వపు జాతీయ కార్యదర్శి మాజీ రాజ్య సభ సభ్యులు అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఏచూరి చిత్రపటానికి మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సభలో ముఖ్యఅతిథి, సీనియర్ నాయకులు దొడ్డా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి ప్రపంచంలోనే మహత్తరమైన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నమ్మి తన జీవితాంతం పేద ప్రజల కోసం శ్రమజీవుల కోసం దోపిడీ లేని సమాజం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. నిబద్ధత కలిగిన గొప్ప మార్క్సిస్టు అని, సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి గా మూడు పర్యాయాలు బాధ్యత లు నిర్వహించారని, చట్టసభల్లో శ్రమజీవుల సమస్యలు పరిష్కారం కోసం పనిచేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రావుల శోభన్ బాబు, కొప్పుల శ్రీనివాస్ రావు,కొలికిపోగు శ్రీనివాసరావు ఉన్నారు.

## కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

**● ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్..**

**దమ్మపేట, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో కార్మికులుగా పనిచేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా జీతాలు లేకపోవడంతో వారి జీవన పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది అన్నారు. అదే విధంగా కార్మికుల వయస్సు పైబడిన వారికి ఆ ఉద్యోగాన్ని వారసులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వడంలో



ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆధార్ పార్టీ కార్మికుల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందన్నారు. తక్షణమే కార్మికులకు జీతాలను విడుదల చేయాలని, లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకన్న. టి సుందరం. ఎన్ వీరస్వామి. బి.అప్పారావు,ఎం చందరం, ఆర్ ఈశ్వరి. టి రామలక్ష్మి. ఎం.గోవిందమ్మ, ఎం.లక్ష్మీదేవి, మంగమ్మ ఉన్నారు.

# బయో మందులపై చర్యలు తీసుకోవాలి

- న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్



**చర్ల, సెప్టెంబర్12:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం పురుగుల మందు దుకాణాలల్లో బయోమందుల విక్రయాలు అధికంగా జరుగుతున్న కారణం రైతాంగం మొత్తం నష్టపోతుందని వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 26 పంచాయతీలు కలిగిన అతి పెద్ద ఏజెన్సీ ఆదివాసీ మండలం చర్ల మండలం అని ఈ మండలంలో ఎక్కువగా రైతులు మిర్చి వరి పత్తి సాగు చేస్తుంటారని అమాయక నిరుపేద రైతులను దృష్టిలో ఉంచుకొని అధికంగా చర్ల మండలంలో భారీగా పురుగుల మందుల షాపులు వెలిశాయని అమాయక రైతులను చూసి బయో మందులను వారికి అంటగడుతున్నారని వీటిని కొంటున్న రైతులు భారీగా నష్టపోతున్నారని అన్నారు . బయో మందులను ధర 300 నుండి 1500 వరకు అధిక ధరలకు అమ్ముకోని సొమ్ము చేసుకుంటున్నారని ముసలి సతీష్ అన్నారు . అతి తక్కువ కాలం లోనే వ్యాపారులు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని చర్ల మండలంలో వ్యాపారులు లాభ సాటిగా మారటంతో పురుగుల మందుల షాపులు పుట్టగొడుగుల్లా పుడుతున్నాయని వ్యాపారాలు లాభసాటిగా సాగుతున్న కారణంగా కనీసం రైతులకు రసీదులు కూడా ఇవ్వడం లేదని రోడ్లమీద ఉన్న దుకాణాలలో వివరాలు వెల్లడించడానికి బోర్డులు కూడా పెట్టడం లేదని దీనిపైన అనేకసార్లు ఫిర్యాదులు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ నిబంధనలను మొత్తం తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ప్రతి నెల చేయాల్సిన తనిఖీలు వ్యవసాయ శాఖ అధికారులు చేయడం లేదని తక్షణమే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ స్పందించి పురుగుల మందు షాపుల మీద చర్యలు తీసుకునే విధంగా చర్య లు తీసుకోవాలని లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని కనీస పెట్టుబడులు కూడా రాక అప్పుల్లో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. అధికారుల బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డి మాండ్ చేస్తా ఉన్నాం అని లేనియెడల రైతులందరికీ ఐక్యం చేసుకొని రైతు ఉద్యమాల్ని కొనసాగిస్తామని అన్నారు.

## ఇసుక ర్యాంపులో గిరిజనేతరుల జోక్యం తగదు

- జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ



**చర్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం ఇర్ప ప్రకాష్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ కుదునూరు గ్రామపంచాయతీకి సంబంధించిన ఇసుక ర్యాంపు మంజూరిలో స్థానిక గిరిజనేతరుడి కనుసన్నల్లో ఆయన సూచనలతో ఆయన అనుచరుల మహిళలతో కమిటీని ఏర్పాటు చేసుకొని కుదునూరు గ్రామంలో ఉన్న పది కుటుంబాలను సొసైటీలో ప్రమేయం లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న గిరిజనేతరుడు ఆగడాలపై ఐటీడీఏ పీవో చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఆ ర్యాంపులో లారీ పట్టాలు కట్టినందుకు రోజుకు 1100 రూపాయలు ఇస్తూఉంటే అందులో 100 రూపాయలు కమిటీ సభ్యులు వసూలు చేస్తున్నారని ఆదివాసీలను ఇసుక ర్యాంపులో రానీయకుండా గిరిజనేతరులు అడ్డుకుంటున్నారని రేసింగ్ కాంట్రాక్టర్ కూడా గిరిజనేతరులకు సపోర్ట చేస్తున్నారని ఆరోపించారు.కుదునూరు గ్రామంలో ఒక గిరిజనేతరుని కదంబ హస్తాల్లో ఈ ఇసుక ర్యాంపు నడుస్తుందని అలాంటి వారిని అధికారులు గుర్తించి మహిళా కమిటీ సభ్యులు నడుపుకునేలా సూచించాలి అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్. భీరబోయిన శేఖర్. ఇరుపా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , సెప్టెంబరు 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలో మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణమూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చర్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల రామంజపురం , లింగాపురం పాడు గ్రామాల్లో డెంగ్యూ కేసులు నమోదైన కారణంగా డాక్టర్ హారిక ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపులో డెంగ్యూ కేసులను విజిట్ చేసి పైరిత్రం స్పేస్ స్ప్రే చేయించడం జరిగింది. అలాగే ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి యాంటీ లార్వల్ సర్వే రాపిడ్ ఫీవర్ సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ హారిక మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని లార్వా ఉన్నట్లయితే ఆ నీటిని తొలగించాలని అందరూ దోమ తెరలను కట్టుకోవాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని గుమ్మాలకి కిటికీలు జాలీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలోడాక్టర్ హారిక,సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు , హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ నరసింహారావు , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు ఏఎన్ఎం హైమావతి ,సౌజన్య, సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి: వెటర్నరీ డాక్టర్ శిరీష



**పినపాక, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ):** రైతులు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పినపాక పశు వైద్యాధికారి శిరీష అన్నారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోనీ పెంటన్నగూడెం, బొమ్మరాజు పల్లి, ఎర్రగుంట గ్రామాలలో పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఆమె మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశు అనారోగ్యానికి గురైన వెంటనే తమకు సమాచారం అందించాలని చెప్పారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, వీర నాయక్

## గుట్ట అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపి వేయాలి:సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** శేషగిరినగర్ హేమచంద్రపురం బైపాస్ రోడ్డు లో ఉన్నటువంటి సుమారు 500 ఎకరాలకు సంబంధించిన గుట్ట అక్రమ తవ్వకాలకు గురవుతుందని, రాత్రికి రాత్రే జెసిబిలతో ట్రాక్టర్లతో తవ్వకాలు మొదలు పెడుతున్నారు.ఈ అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు అన్నారు. హేమచంద్రపురం బైపాస్ రోడ్డులో అక్రమ తవ్వకాలకు గురవుతున్న గుట్టను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 500 ఎకరాలకు పైగా ఉన్నటువంటి ఈ గుట్ట అనేక వేప చెట్లు పెద్ద పెద్ద చెట్లతో రాళ్లతో కూడుకొని ఉన్నది ప్రకృతికి పర్యావరణానికి ఒక మంచి వాతావరణం కలిగిన ఈ గుట్టను కొంతమంది స్వార్థపరులు ఎలాంటి పర్మిషన్లు లేకుండా అధికారుల అండ దండలతో ఈ గుట్టలను రాత్రికి రాత్రే అక్రమంగా తవ్వుకుంటూ మట్టిని, రాళ్ళను తరలిస్తూ ఉన్నారని. ఆదివాసీలు గిరిజనులు వంట కోసం కట్టెలు తెచ్చుకుంటుంటే కేసులు పెట్టే ఈ పాలకులు అధికారులు గుట్టలు గుట్టలే రాత్రికి రాత్రే తవ్వుకొని పోతుంటే ఎందుకు మాట్లాడటం లేదో ఈ అధికారులు చెప్పాలని ఆయన అన్నారు.గత వారం, పది రోజులుగా అర్ధరాత్రి పూట జెసిబిలు ట్రాక్టర్లతో ఈ మట్టిని రాళ్ళను తరలిస్తూ, పెద్దపెద్ద వేప చెట్లను పచ్చని చెట్లను నేలమట్టం చేస్తున్నారని అధికారులు చూచి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఆ మైనింగ్ కి ఎలాంటి పర్మిషన్లు గానీ రికార్డులు గాని లేవు అని తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని అక్రమ తవ్వకాలు నిలిపేయాలని అక్రమంగా జెసిబి లను ట్రాక్టర్లను పెట్టి లక్షల రూపాయలు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆందోళనకు సిద్ధం అవుతుందా అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వివిధ ప్రజాసంఘాల నాయకులు నరేష్, నాగరాజు, జీవన్, సాగర్ పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీకి పిలుపు నిచ్చిన పాల్వంచ మండల జెఏసీ.

- రేపు ఆదివారం లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ.



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల జెఏసీ ఆధ్వర్యంలో ఈనెల 14వ ఆదివారం తేదీన జరగనున్న లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయాలని మండల జెఏసీ అధ్యక్షులు గుగులోత్ దేవీలాల్ నాయక్ పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ – కొంత మంది కోయ వర్గానికి చెందిన రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేలా సుప్రీంకోర్టులో కేసులు వేయడం విచారకరమని అన్నారు.అలాంటి పరిస్థితి ఏర్పడితే లంబాడి జాతి మనుగడకు,భవిష్యత్తు తరాల విద్య,ఉపాధి,రాజకీయ రిజర్వేషన్లకు పెద్ద ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు."మన హక్కులు,మన ఆస్తిత్వం,మన భవిష్యత్తు కోసం పోరాడాల్సిన సమయం ఇది.కాబట్టి లంబాడ మేధావులు,విద్యావేత్తలు,ప్రభుత్వ ఉద్యోగులు,కూలీలు,కర్షకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని జయప్రదం చేయాలి" అని దేవీలాల్ నాయక్ పిలుపునిచ్చారు.ర్యాలీ ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు పాల్వంచ బస్టాండ్ సెంటర్ సికాలనీ మెయిన్ గేట్ వద్ద ప్రారంభమై కొత్తగూడెం వరకు కొనసాగనుంది.

# వలకి  చిక్కిన పైతాన్

- వల నుంచి సురక్షితంగా పైథాన్ ను బయటకు తీసి అడవిలో వదిలిపెట్టిన ఫారెస్ట్ అధికారులు



**పినపాక, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**చెరువు అలుగు వద్ద ఏర్పాటుచేసిన వలకు పొడవైన పైతాన్ చిక్కింది.ప్రత్యక్ష సాక్షులు, ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక చెరువు అలుగు వద్ద చెరువు లో పోసిన చేప పిల్లలు బయటకు వెళ్లకుండా ఆ చెరువుకు సంబంధించిన వ్యక్తులు వలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యం లో శుక్రవారం ఆవలలో పొడవైన పైతాన్ చిక్కింది. అటుగా వెళ్తున్న కొంతమంది రైతులు వలలో చిక్కుకున్న భారీ పైథాన్ ను చూసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఏడుల్లా బయ్యారం రేంజ్ ,గోపాలరావు పేట బీట్ అధికారి వజ్జా ఆదిత్య ఆధ్వర్యంలో వాచర్ లు బండగొర్ల అశోక్ ,రాంబాబు, స్థానికుల సహాయంతో పైథాన్ కు ఎలాంటి ప్రాణహాని జరగకుండా జాగ్రత్తగా వల నుంచి సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం ఓ సంచిలో బంధించి గోపాలరావుపేట అడవుల్లో వదిలిపెట్టినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వజ్జా ఆదిత్య మాట్లాడుతూ... ఇది ఇండియన్ రాక్ పైథాన్ గా పిలుస్తారని, అడవులలో, నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో, మానవ నివాస గృహాలకు సైతం దగ్గర్లో ఉంటాయన్నారు. చేపల కోసం వచ్చి వలకి  చిక్కిందని ఆయన తెలిపారు. ఇవి విషం లేని పాములని... వీటిని ప్రజలు చంపకూడదని తెలిపారు.

# విద్యార్థుల కడుపునింపే కార్మికులను పస్తులుంచడం సరైందికాదు

- గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఔట్సోర్సింగ్ కార్మికుల నిరవధిక సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్



**భద్రాచలం, సెప్టెంబరు 12,ప్రజాజ్యోతి :**విద్యార్థుల కడుపునింపే కార్మికులను పస్తులుంచడం సరైందికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అవుట్సోర్సింగ్ కార్మికులపై అధికారులు వివక్ష చూపుతూ 10నెలలుగా వేతనాలు ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను పస్తులు ఉంచడం సరైన పద్ధతి కాదని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమశాఖలో నూతనంగా విడుదల చేసిన క్యాటరింగ్ జీవోను వెంటనే రద్దుచేయాలని, ప్రతి కార్మికుడికి రూ.15600 కనీసవేతనం అమలు చేయాలన్నారు. కార్మికులకు |డ్రెస్కోడ్తో పాటు ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రమాద బీమా సదుపాయాలు కల్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని, అవుట్సోర్సింగ్ కార్మికుడు మృతిచెందితే కుటుంబం వీదిన పడుతుందని, ఆ పరిస్థితి రాకుండా కుటుంబసభ్యులకు అవకాశం కల్పించాలన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేతవరకు సమ్మె విరమించేదిలేదని ఏజే రమేష్ స్పష్టం చేశారు. సమ్మె శిబిరంలో డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, కె.రామారావు, కె.కుమారి, కె.సుబ్బయ్య, నాగమణి, చిన్నక్క, విజయలక్ష్మి, ఎం.మోహన్, ఎన్కె.లక్ష్మి, నాగమణి పాల్గొనగా సమ్మెకు సీఐటీయూ పట్టణ కన్వీనర్ బండారు శరత్బాబు, నాయకులు గడ్డం స్వామి, కొలగాని రమేష్, పారెల్లి సంతోషకుమార్ సంఘీభావం తెలిపారు.

# పేదలకు అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్

- ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ





**చంద్రుగొండ సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా జాతీయ ఉపాధి హామీ కూలీలకు గడ్డ పలుగు, పార, బొచ్చెలను, ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎంతో మంది నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,తో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం గొప్ప వరంలా మారిందన్నారు. అలాగే నిరుపేదలు కార్పొరేట్ వైద్యం చేయించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్, అలాగే సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తుందన్నారు. అలాగే హైదరాబాదు నీమ్స్ లో వైద్యం చేయించుకోవడానికి రూ 30 లక్షల వరకు ఎల్ వో సి, అలాగే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారు బసవతారకం ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాలనుకుంటే రూ 50 లక్షలు వరకు ఎల్ఓసి రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఇలా ప్రతిక్షణం పేదవాడి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, తుమ్మలపల్లి సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్ష్మి బొర్రా సురేష్, బి కోటేశ్వర రావు, కేశబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ బానోతు పార్వతి, కాశీ విశ్వనాథ్, ఇంజం అప్పారావు, సయ్యద్ రసూల్, సంకా శంకర్, చిన్నంశెట్టి మహేష్, ఇస్లావత్ రుక్మిణి, మాజీ ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట బిఎంఎస్ మహాధర్నా

- కార్మికుల డిమాండ్లతో దద్దరిల్లిన కార్యాలయం



**కొత్తగూడెం (సింగరేణి), సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి:**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు శుక్రవారం నిర్వహించిన మహాధర్నా విజయవంతంగా ముగిసింది. కార్మికుల సమస్యలు, హక్కుల సాధన కోసం జరిగిన ఈ ఆందోళనలో ఎక్కువ మంది పాల్గొని నినాదాలతో సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని మారుమోగించారు. ఈ ధర్నాకు యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు బి. రామ్ సింగ్ అధ్యక్షత వహించగా.., ఎబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, రాష్ట్ర బిఎంఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రామ్మోహన్, యూనియన్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ – "నాయకులు మారినా, కార్మిక సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. రికగ్నైజ్డ్ యూనియన్ వైఫల్యం వల్లే కార్మికులు ఇంతవరకు ఇబ్బందులు పడుతున్నారు. బిఎంఎస్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది" అని అన్నారు.సిహెచ్ మహేష్ మాట్లాడుతూ – "దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలైనా, కార్మికులు ఇంకా రోడ్డెక్కి పోరాడవలసిన పరిస్థితి రావడం రాజకీయ వ్యవస్థ వైఫల్యం" అని విమర్శించారు.మాధవ నాయక్ మాట్లాడుతూ – "జూలై 23 నుండి సెప్టెంబర్ 12 వరకు దేశవ్యాప్తంగా మూడు దశల ఆందోళనలు నిర్వహించాం. సింగరేణి కార్మికులు ఈ పోరాటానికి ఉత్సాహంగా తోడ్పడుతున్నారు" అని పేర్కొన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లను ఆయన తెలియజేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవి ;**

బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50% రెగ్యులర్ కార్మికుల ద్వారానే జరపడం.

కాంట్రాక్టీకరణ నియంత్రణ, ఖాళీల భర్తీ, రిటైర్డ్ స్థానంలో కొత్త నియామకాలు భర్తీ చేయడం .

ట్రాన్స్కో, జెన్కో వద్ద ఉన్న బకాయిలు ₹42,739 కోట్లు వెంటనే వసూలు చేయడం

కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటి  వేతనాలు, క్వార్టర్స్, వైద్య సౌకర్యం, బోనస్ లు ఇవ్వడం .

మహిళా కార్మికుల కోసం వాష్రూములు, క్రెచ్లు, సాధికారతకు చర్యలు చేపట్టడం .

సిఎంపిఎఫ్లో పారదర్శకత, ఆన్లైన్ సేవలు, కుంభకోణాలపై చర్యలు తీసుకోవడం .

సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 35% లాభాల బోనస్ చెల్లించడం.

కోల్ ఇండియా మాదిరిగా ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్మెంట్ అమలు చేయాలి.

ధర్నా అనంతరం సింగరేణి జీఎం (పర్సనల్) మురళీధర్ కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో లట్టి జగన్మోహన్, జి. వెంకటరెడ్డి, టి. నరేంద్రబాబు, మొగిలిపాక రవి, బి. కిషన్, సైదులు, ఉట్ల గణేష్, నాగప్రసాద్, లీలా కృష్ణ, బి. సుందర్, అశోక్, ఠాగూర్, శ్యాంసుందర్, ధారావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా ఎస్సీ బాయ్స్ హాస్టల్

- 4హాస్టల్ సమస్యలపై సీపీఎం సర్వే

**భద్రాచలం, సెప్టెంబరు 12,ప్రజాజ్యోతి :**భద్రాచలం ఎస్సీ బాయ్స్ హాస్టల్ సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. ఎస్సీ బాయ్స్ హాస్టల్లో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు సర్వే బృందం దృష్టికి వచ్చాయన్నారు. ఒకే కాంపౌండ్లో కళాశాల, హాస్టల్, స్కూల్ హాస్టల్ ఉండటంతో ఒక వార్డెన్పై మరో వార్డెన్ పెత్తనం చేయడం కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుందన్నారు. పనిచేస్తున్న వంటకుట్లు, వాచ్మెన్, ఇతర వర్కర్లు ఏ ఉద్యోగి ఏ హాస్టల్లో – పని చేస్తున్నారో తెలియని అయోమయంలో ఇటు విద్యార్థులు అటు వర్కర్లు ఉన్నారన్నారు. రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందడంలేదని, హాస్టల్ గదులు వర్షం వస్తే కురుస్తున్నాయని, బాత్రూమ్లకు సరిగా తలుపులు కూడా లేవని సర్వే బృందం వద్ద విద్యార్థులు వాపోయారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి బాయ్స్ హాస్టల్లో సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్బాబు, పట్టణకమిటీ సభ్యులు వార్డు కన్వీనర్ బి.కుసుమ, ఎస్.భూపేంద్రలు పాల్గొన్నారు.



# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్ పార్టీనా... బీఆర్ఎస్సా

- స్పష్టమైన వైఖరిని తెలియచేయాలి
- బీఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు



**భద్రాచలం, సెప్టెంబరు 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అసలు కాంగ్రెస్ పార్టీనా...బీఆర్ఎస్ పార్టీనో తేల్చి స్పష్టమైన వైఖరిని తెలియచేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం అంబేద్కర్ సెంటర్లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరి పదవి పోతుందని భయంతో బీఆర్ఎస్ పార్టీ అని తెల్లం చెప్పడం సిగ్గుచేటని, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం రద్దుకాలేదు...కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు...కానీ పొదెం -వీరయ్యతో కలిసి నడుస్తా అంటే అర్థం ఏమిటో ప్రజలకు తెలియడంలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా మేమే క్యాంపు కార్యాలయానికి వస్తాం...మీరే ఆహ్వానించండని తెల్లం వెంకట్రావు వైఖరిపై మండిపడ్డారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తల కష్టం మీద కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే వెంకట్రావు పార్టీ మారి కాంగ్రెస్లో చేరిన మాట వాస్తవమని, పార్లమెంట్ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసిన బలరాంనాయక్ గెలుపు కోసం ప్రచారం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి ఇంట్లో రేవంత్రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాట వాస్తవం కాదా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతల ప్లెక్సీలు, బ్యానర్లు ముద్రించి వేయించింది వాస్తవం కాదా అన్నారు. అన్నీ మరిచిపోయి పదవి పోతుందనే భయంతో నేను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నాను... కాంగ్రెస్ పార్టీలో చేరలేదు.. ప్రజాసమస్యలపై ముఖ్యమంత్రిని కలిశాను అని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. కాంగ్రెస్లో చేరలేదు... కానీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యతో కలిసి నడుస్తానంటే అర్థం ఏమిటో ప్రజలకు చెప్పాలని తెల్లంను ప్రశ్నించారు. ఎమ్మెల్యే తెల్లం నిజంగా బీఆర్ఎస్లో కొనసాగితే అంబేద్కర్ సెంటర్ వద్ద కార్యాలయానికి సాదరంగా స్వాగతం చెబుతామని రావాలని, లేకపోతే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్దకు బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తారని మీరైనా సాధారణంగా ఆహ్వానించి బీఆర్ఎస్ కండువా కప్పుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్ , కోలా రాజు, బత్తుల నర్సింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవికిరణ్, కొలిపాక శివ, గోసుల వెంకటశ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలను నిర్మించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్
- విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారికి వినతిపత్రం



**కొత్తగూడెం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి ) :** జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు శిధిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ శ్రీధర్ కు సమస్యలుతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అరకొర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వాలు ప్రగడ్బాలు పలుకుతూనప్పటికీ వానకు వలవల ఎండకు విలవిలాడుతున్న చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగనీ, భవనాలను, పాఠశాల వాతావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతుల్ని అందించే దాంట్లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని అన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఒక నిర్దిష్టమైన నివేదికను అందించాలని ఎంఈఓలు, డిఈఓ ప్రభుత్వ విద్యారంగాని బలోపితం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఇనపల్లి పవన్, సాయి, వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాజిర్ తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూములకు పట్టాలివ్వాలి

- గిరిజనులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి
- ఐటీడీఏ ఎదుట సీపీఐ నిరసన... వినతిపత్రం అందజేత



**భద్రాచలం, సెప్టెంబరు 12,ప్రజాజ్యోతి :** అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగులో ఉన్న పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని, చేతికొచ్చిన గిరిజనుల పత్తి, ఇతర పంటలను ధ్వంసం చేయడంతో పాటు గిరిజన రైతులపై అటవీ అధికారుల దాడులు, అక్రమ కేసులు బనాయించడాన్ని మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ నుంచి భద్రాచలం ఐటీడీఏ వరకు 10కిలోమీటర్ల మేర భారీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ ఎదుట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముష్వా వెంకటేశ్వర్లు అధ్యక్షతన వందలాది మందితో నిరసన వ్యక్తం చేసి కార్యాలయాన్ని ముట్టడించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాబీరాపాషా మాట్లాడుతూ అటవీహక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలు పోడు చేసుకుని జీవనం సాగిస్తున్నారని బూర్గంపహాడ్ మండల పరిధిలోని వలస ఆదివాసీలు 2005 కంటే ముందు నుంచే పోడు సాగుచేసుకుంటున్నారన్నారు. అటవీ అధికారులు పోడు సాగులో పంటలను ధ్వంసం చేస్తూ మహిళపై కూడా విచక్షణారహితంగా వ్యవహరిస్తూ దాడులకుపాల్పడుతున్నారని మండిపడ్డారు. జిల్లావ్యాప్తంగా 2.41లక్షల ఎకరాల పోడుకు పట్టాలు ఇవ్వాల్సి ఉండగా కొంతవరకు ఇచ్చి ఆపేశారని, 90వేల ఎకరాలకు పట్టాలివ్వాలని, ఇందులో 40వేల ఎకరాలు ఆదివాసీలకు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోడు పట్టాలిచ్చి వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, రైతుభరోసా పథకం అమలుచేయాలని, 122 వలస ఆదివాసీల గ్రామాల వారికి ఓటుహక్కు కల్పించి ఆధార్కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం వారి పిల్లలు చదువుకునేందుకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనివల్ల వారి చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూముల సమస్యను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో పలుమార్లు లేవనెత్తారని, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రుగొండ పర్యటనలో పలు సమస్యలు పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారని గుర్తుచేశారు. ఐటీడీఏ పీవో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సమస్యలు వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పరిపాలనాధికారి సున్నం రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్, నరెడ్డి పుల్లారెడ్డి, మున్నాలక్ష్మికుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేరాల శ్రీనివాస్, జంగం మోహనరావు, కంభంమెట్టు శ్రీనివాస్, సాధనపల్లి సతీష్, అలవాల సీతారామిరెడ్డి, సోందె కుటుంబరావు, బూర్గంపహాడ్ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ముదిగొండ బాలకృష్ణ, ఏపూరి వెంకటేశ్వరరావు, వంకా మహేష్, నారపోగు ఏసు, అశోక్ కుమార్, శంకర్, రమేష్, భిక్షం, శోభన్, బర్లవెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, శంకర్రెడ్డి, నాగేశ్వరరావు, సాజిత్, బీమా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేసి రైతులకు అవగాహన



**టేకులపల్లి,సెప్టెంబర్12,ప్రజాజ్యోతి:** టేకులపల్లి కేంద్రంలోని మామిడి పల్లి శ్రీనుప్రత్తి చేనులో డ్రోన్ ద్వారా నానో యూరియా,నానో డిఏపిని పిచికారి చేసి,రైతులకు శుక్రవారం అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు రైతులకు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్కో యూరియాను రైతులు 4 బాటిల్స్ కొని బిల్లు భద్రపరచుకోవడం వలన రైతు ప్రమాదవశాత్తూ మరణించినప్పుడు రూ. 200000 వరకు ఇన్సూరెన్స్ పొందవచ్చు వారు అని అన్నారు.నానో యూరియాను పిచికారి చేయడం వలన భూమి వాయుకాలుష్యం తగ్గించడం ఉంటుందని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సరిత,ఏవో అన్నపూర్ణ,ఏఈవోలు శ్రావణి, విశాల,రైతులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు




**కొత్తగూడెం సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ):** భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాలరావు జన్మదినం సందర్భంగా రెవిన్యూ మంత్రి క్యాంప్ ఆఫీస్ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ అందిస్తున్న సేవలను ప్రశంసిస్తు ఆయన రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పీతాంబరం, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, లక్ష్మణ్ అగర్వాల్, గొల్ల శ్రీను, కున్సోత్ కిషన్, సుందర్ లాల్ కోరి, కేకే మున్నా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కేంద్రంలో 14న లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

- ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వారిని సహించము



**భద్రాచలం ,12 సెప్టెంబర్ ,ప్రజాజ్యోతి :** ఈ నెల 14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగబోయే లంబాడీలు ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని బంజారా నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం భద్రాచలం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టులో లంబాడీలపై దాఖలైన కేసుకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రదర్శన సందర్భంగా లంబాడి నాయకులు మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ తెగలుగా గుర్తించబడ్డారని, అయినప్పటికీ అన్నదమ్ములుగా ఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తూ కొందరు రాజకీయ లాభం కోసం ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో జి.ఓ. నంబర్ 3, ఐదవ షెడ్యూల్, 1/70, పెస చట్టాలు అగ్రవర్ణ పాలకుల చేత కాలరాయబడుతుంటే ప్రజలకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించాల్సిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాత్రం చట్టసభల్లో ప్రశ్నించడం మాని, లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ నెల 14న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగబోయే ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, టీ.జి. టి.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, న్యాయవాది-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, ఎల్.వి., మాన్సింగ్, నరేష్, సీత్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో త్రివేణి జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం



**భద్రాచలం, సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్ల రోడ్‌లోని త్రివేణి జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాటి వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక సమస్యలను వివరించారు. అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, సాఫల్యభరితమైన జీవితం గడపాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల డైరెక్టర్ శ్రీమతి కోడూరి ప్రశాంతి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**చర్ల, సెప్టెంబర్ 12:(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో శుక్రవారం కుదునూరు గ్రామానికి చెందిన సిద్ది సంపత్ కు తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరు ఐన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ చెక్కు తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ద్వారా మంజూరై, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హలో లంబాడి చలో కొత్తగూడెం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** ఈనెల 14 ఆదివారం లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ విజయవంతం చేయాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు,ఉద్యోగులు,మరియు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు, వార్డు నెంబర్లు సంఘ నాయకులు అందరూ కలిసి మూకుమ్మడిగా కొత్తగూడెం పట్టణంలో మహా ర్యాలీని విజయవంతం చేయాలని లంబాడీల పై జరుగుతున్న దుష్ప్రచారాలలో భాగంగా ఈరోజు ఎల్ హెచ్ పి ఎ స్ నాయకులు లాకావత్ నాగేశ్వరరావు పిలుపుమేరకు జూలూరుపాడు మండల కేంద్రంలో పిలుపులో భాగంగా సాయిరాం తండా మాజీ సర్పంచ్ రఘునాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు మూడు రమేష్ మరియు టిపి జోధా బాయ్, తోపాటు నరేష్,నాగరాజు, వీరభద్రం,రవి,లక్ష్మి, అశోకులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణకు యత్నం కేసు నమోదు

**టేకులపల్లి, సెప్టెంబర్12,ప్రజాజ్యోతి:** భూ ఆక్రమణ కు పాల్పడిన వ్యక్తుల పై శుక్రవారం మండలంలోని బోడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. బోడు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం సంపత్ నగర్ గ్రామం, గంగారం రెవెన్యూ పరిధిలోనీ సర్వేనెంబర్ 303/2/157 గల 70 ఎకరాల భూమినీ 1)మాలోత్ నాగలక్ష్మి, 2.భూక్య బావ్ సింగ్ ,3.గుగులోత్ సక్కుబాయ్ 4.మాలోత్ బలరాం,5. మెట్ట వెంకటేశ్వర్లు, 6. ఏలూరి కోటేశ్వరరావు,7. కోరం చిట్టిబాబులు , నకిలీ స్టాంపు పత్రాలను సృష్టించి అక్రమించేదుకు ప్రయత్నం చేశారు.ఈ ఘటనపై బాధిత రైతు సోమరాజు వెంకటరాజా రాంప్రసాద్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పశువులకు ఇబ్బందులు కలగనీయొద్దు

- **పంచాయతీ ఈవోకు వినతి**



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 12 (ప్రజా జ్యోతి ):** పారిశ్రామిక వాడ సారపాకలో రాత్రి సమయాల్లో పశువులు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నాయని, గుర్తుతెలియని వాహనాలు ఢీకొనడంతో గాయాలపాలవుతున్నాయని, వాహనదారులు కూడా గాయపడుతున్నారని దీనిపై పంచాయతీ సిబ్బంది పశువులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని పంచాయతీ ఈవో కంది మహేష్కు జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి వి.రామారావు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. రాత్రి, పగలు తేడా లేకుండా పశువులు వీధుల్లో తిరగడంతో వచ్చి పోయే వాహనదారులకు తగలడంతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆ వినతిలో కోరారు. పశువులు దుకాణాల వద్ద ఆహారపదార్థాలు తినడంతో ఫుడ్ పాయిజిన్ అవుతుందని, పశువుల యజమానులు వాటిని ఇంటి వద్ద కట్టేసి పరిరక్షించాలని, లేనిపక్షంలో పంచాయతీ సిబ్బంది ఆ యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. పశు యజమానులు పట్టించుకోకపోతే ఆ పశువులను గోశాలకు తరలించేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పరిరక్షణ సంస్థ బాధ్యులు పలువురు ఉన్నారు.

## పోడుభూములకు పట్టాలివ్వాలి.. గిరిజనులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి

- **ఐటీడీఏ ఎదుట సీపీఐ నిరసన వినతిపత్రం అందజేత**




**బూర్గంపహాడ్, సెప్టెంబరు 12 (ప్రజా జ్యోతి):** అటవీహక్కుల చట్టం ప్రకారం సాగులో ఉన్న పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని, చేతికొచ్చిన గిరిజనుల పత్తి, ఇతర పంటలను ధ్వంసం చేయడంతో పాటు గిరిజన రైతులపై అటవీ అధికారుల దాడులు, అక్రమ కేసులు బనాయించడాన్ని మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే. సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ నుంచి భద్రాచలం ఐటీడీఏ వరకు 10 కిలోమీటర్ల మేర భారీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ ఎదుట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వర్లు అధ్యక్షతన వందలాది మందితో నిరసన వ్యక్తం చేసి కార్యాలయాన్ని ముట్టడించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాబీ్ాషా మాట్లాడుతూ అటవీహక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలు పోడు చేసుకుని జీవనం సాగిస్తున్నారని బూర్గంపహాడ్ మండల పరిధిలోని వలస ఆదివాసీలు 2005 కంటే ముందు నుంచే పోడు సాగుచేసుకుంటున్నారన్నారు. అటవీ అధికారులు పోడు సాగులో పంటలను ధ్వంసం చేస్తూ మహిళపై కూడా విచక్షణా రహితంగా వ్యవహరిస్తూ దాడులకుపాల్పడుతున్నారని మండిపడ్డారు. జిల్లావ్యాప్తంగా 2.41 లక్షల ఎకరాల పోడుకు పట్టాలు ఇవ్వాల్సి ఉండగా కొంతవరకు ఇచ్చి ఆపేశారని, 90వేల ఎకరాలకు పట్టాలివ్వాలని, ఇందులో 40వేల ఎకరాలు ఆదివాసీలకు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోడు పట్టాలిచ్చి వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, రైతుభరోసా పథకం అమలుచేయాలని, 122 వలస ఆదివాసీల గ్రామాల వారికి ఓటుహక్కు కల్పించి ఆధార్కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం వారి పిల్లలు చదువుకునేందుకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనివల్ల వారి చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూముల సమస్యను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో పలుమార్లు లేవనెత్తారని, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రుగొండ పర్యటనలో పలు సమస్యలు పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారని గుర్తుచేశారు. ఐటీడీఏ పీవో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సమస్యలు వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పరిపాలనాధికారి సున్నం రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్, నరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేరాల శ్రీనివాస్, జంగం మోహనరావు, కంభంమెట్టు శ్రీనివాస్, సాధనపల్లి సతీష్, అలవాల సీతారామిరెడ్డి, సోందె కుటుంబరావు, బూర్గంపహాడ్ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ముదిగొండ బాలకృష్ణ, ఏపూరి వెంకటేశ్వరరావు, వంకా మహేష్, నారపోగు ఏసు, అశోక్ కుమార్, శంకర్, రమేష్, భిక్షం, శోభన్, బర్లవెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, శంకర్రెడ్డి, నాగేశ్వరరావు, సాజిత్, బీమా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్కు నిధులు మంజూరు చేసినందుకు హమాలీలు హర్షం

- **ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి అభినందనలు .**



**జూలూరుపాడు,సెప్టెంబర్12( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న పత్తి సబ్ మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్ యార్డుగా చేసినందుకుగాను వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కు పత్తి మార్కెట్ హమాలీలు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం పాపకొల్లు క్రాస్ రోడ్డులో అభినందనలు తెలియజేస్తూ పటాసులు పేలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలా నాయక్ హాజరయ్యారు. ఎన్నో ఏళ్లగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పత్తిసబ్ మార్కెట్ను శాశ్వత మార్కెటుగా చేసినందుకు హమాలీలు ఆనందం వ్యక్తం చేశారు మూడు కోట్ల మూడు లక్షల రూపాయలు మంజూరు చేసి శాశ్వత మార్కెట్ యార్డ్ పనులు మొదలు పెట్టేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు అభినందనలు తెలియజేశారు కాం గ్రెస్ పార్టీ నాయకులు మోహన్ . లచ్చు నాయక్ ఓబీసీ సెల్ నాయుడు.తో పా టు హమాలీ మేస్త్రీలు. పప్పుల జాను. గత్తం బాబురావు. మంద మాసు. పాల్గొన్నారు.

## హాస్టళ్ల ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్, డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్ల ఆకలి కేకలు

**టేకులపల్లి, సెప్టెంబర్12,ప్రజాజ్యోతి:** హాస్టళ్ల ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు నెలల తరబడి జీతాలు అందడం లేదు.దీంతో వారు కుటుంబాన్ని పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అప్పులు చేసి ఆశ్రమ స్కూళ్లు, గిరిజన హాస్టళ్లు, పోస్టుమెట్రిక్ హాస్టళ్లలోని విద్యార్థుల కడుపు నిండా అన్నం పెడుతూ తాము పస్తులుంటున్నామని వారు వాపోతున్నారు.ఔట్సోర్సింగ్ కార్మికులు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నుండి సమ్మెకు ఉపక్రమించారు. తమకు క్యాటరింగ్ జీవో 527 రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం 15600 జీతం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 10 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి. గుర్తింపు కార్డులు,యూనిఫామ్ లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా అమలు చేయాలని వారు అన్నారు. డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు తాము సంఘీభావం తెలియజేస్తున్నామని వారి సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి నిరవధిక సమ్మెకు ఉపక్రమించారు.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,ఔట్సోర్సింగ్ కార్మికులు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ఈసం పద్మ, కుంజ జయ, ఈసం స్వరూప,అంజమ్మ , అనిత,విజయభారతి,సుబ్రహ్మణ్యం,తాటి భారతి, టి.సుజాత, ఏ.కిషన్,వి.సుధా,ఈ. విజయ, ఈ.భద్రమ్మ,రామలక్ష్మీ, శైలజ, దీప తదితరులు పాల్గొన్నారు.

